మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :221 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 09-01-2025 పేజీలు :4 వెల : 2రూ

## మహిళాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



**నమస్తే హైదరాబాద్ :** మహిళల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం మంత్రులు సీతక్క, కొండా సురేఖతో కలిసి హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. కొత్త విద్యుత్ పాలసీ కోసం ఇంధనశాఖ, గ్రామీణాభివృద్ధిశాఖ మధ్య కుదిరిన ఒప్పందంతో 1,000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వీటి ద్వారా ఐదేళ్ల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు భూములను గుర్తించి, ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఒక మెగావాట్ ఉత్పత్తికి నాలుగు ఎకరాల భూమి అవసరమని, ప్రతీ జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా సేకరించాలన్నారు. ప్రతీ నియోజకవర్గంలో స్మాల్‌స్కేల్, మైక్రో ఇండస్ట్రీల ఏర్పాటుకు నాలుగు నుంచి ఐదెకరాలు అవసరమని, ఇక్కడ ఎస్‌హెచ్‌జీ సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. రైతులు 2 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునేందుకు పీఎం కుసుమ్ పథకం కోసం దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకొని కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి తోడ్పాటు అందించాలన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ, సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు జిల్లాలో స్థలాన్ని పరిశీలించి ఎంపిక చేశామని తెలిపారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సర్వే నంబరు 452, 453లో 15.33 ఎకరాలు ఎంపిక చేసి మిగతా ప్రక్రియ కోసం సంబంధిత అధికారులతో సమీక్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి పద్మజారాణి, విద్యుత్ శాఖ ఎస్‌ఈ సుధీర్, డీఈ శ్రీనివాసచారి, గ్రామీణాభివృద్ధి అదనపు అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి తొక్కిసలాట ఘటనలో పాపం వారిదేనా.!?



**నమస్తే హైదరాబాద్ :** తిరుపతి వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల కోసం భక్తులు పోటెత్తడంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో నలుగురు భక్తులు చనిపోయారు. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. గురువారం ఉదయం తెల్లవారుజామున ఐదు గంటల నుంచి ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీచేసేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే ఈ వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల కోసం భక్తులు బుధవారం సాయంత్రం నుంచి కౌంటర్ల వద్దకు చేరుకున్నారు. ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీ కోసం తిరుపతిలో 8 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎనిమిది కేంద్రాలలో 90 కౌంటర్లు ఏర్పాటు చేశారు. అయితే ఈ కౌంటర్ల వద్ద భక్తులు బారులు తీరారు. ఈ క్రమంలోనే శ్రీనివాసం, విష్ణునివాసం, బైరాగి పట్టెడ కేంద్రాల వద్ద తొక్కిసలాట జరిగింది. క్యూలైన్లలోకి ఒక్కసారిగా వదలటంతోనే తొక్కిసలాట జరిగినట్లు తెలిసింది. అయితే ప్రాణనష్టం జరగడం వెనుక అంబులెన్స్ డ్రైవర్ల నిర్లక్ష్యం ఉందనే వార్తలు వస్తున్నాయి. భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకుని టోకెన్ల జారీ కేంద్రాల వద్ద టీటీడీ అంబులెన్సులు ఏర్పాటుచేసింది. అయితే తొక్కిసలాట జరిగిన సమయంలో అంబులెన్సు డ్రైవర్లు అందబాటులో లేనట్లు సమాచారం. దీంతో గాయపడిన వారిని సకాలంలో ఆస్పత్రికి తరలించలేకపోవటంతోనే నలుగురు చనిపోయినట్లు వైద్యులు చెప్తున్నారు. భక్తులు కూడా ఇదే విషయంపై ఆరోపణలు చేస్తున్నారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించేందుకు అరగంటకుపైగా వేచి చూడాల్సి వచ్చిందనే ఆరోపణలు వస్తున్నాయి. ఘటనా స్థలిలోని ఓ డీఎస్పీని కూడా భక్తులు నిలదీశారు. మరోవైపు చనిపోయిన వారిలో ముగ్గురు మహిళలు ఉన్నట్లు సమాచారం. మరోవైపు తిరుపతి తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యాలయం కూడా ఆరా తీసింది. కలెక్టర్, ఎస్పీ, టీటీడీ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంది. ఘటనా స్థలిలో సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు.. తనను ఎంతో కలిచివేసిందన్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి ప్రస్తుతం రుయా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. గాయపడినవారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలిసింది. అటు రుయా ఆసుపత్రిలో పట్టించుకునే దిక్కులేదంటూ భక్తులు మండిపడుతున్నారు.

## ఫార్ములా ఈ రేస్ కేసులో టాప్ గేర్‌లో ఎంక్వైరీ..



**నమస్తే హైదరాబాద్** తెలంగాణ రాజకీయాన్ని షేక్ చేస్తోన్న ఫార్ములా ఈ రేసు కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఫార్ములా ఈ రేస్ ఎంక్వైరీపైనే ఏసీబీ, ఈడీ ఆఫీసులు ఫుల్ ఫోకస్ పెట్టాయి. నిందితులుగా ఉన్న అధికారులపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నాయి. డబ్బుల బదిలీలో కీలకంగా వ్యవహరించిన బీఎల్ఎన్ రెడ్డిని ఈడీ విచారించింది. ఫెమా ఉల్లంఘన, మనీలాండరింగ్ కోణంలోనే విచారణ జరిగింది. ఎఫ్‌ఈవో కంపెనీకి డాలర్లలో చెల్లించేందుకు ఆర్‌బీఐ అనుమతి తీసుకోకపోవడంపై ఈడీ ఫోకస్ పెట్టింది. అనుమతులు లేకుండా 55 కోట్లు ఎఫ్‌ఈఓకి బదిలీ చేయడంపై ఈడీ ఆరా తీసింది. అయితే తమకున్న పరిధిలోనే డబ్బులను బదిలీ చేశామని ఈడీ ముందు హెచ్ఎండీఏ అధికారి బీఎల్ఎన్ రెడ్డి చెప్పారు. ఉన్నతాధికారుల అనుమతితోనే ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ద్వారా డబ్బులు బదిలీ చేసినట్టు ఈడీకి సమాచారం ఇచ్చారు బీఎల్ఎన్ రెడ్డి. 46 కోట్ల రూపాయలను విదేశీ మారక ద్రవ్యం రూపంలో చెల్లించినట్టు ఈడీ ముందు స్పష్టం చేశారు. రెండవ దఫా రేసింగ్‌కు ఆటంకం లేకుండా ఉండేందుకు చెల్లింపులు చేశామని ఈడీ ముందు బీఎల్ఎన్ రెడ్డి స్టేట్‌మెంట్ ఇచ్చారు. రెండవ దఫా రేసింగ్ అడ్వాన్స్ చెల్లించకపోతే రేసు రద్దయ్యే అవకాశం ఉండటంతోనే డబ్బులు చెల్లించామని ఈడీ ముందు స్టేట్మెంట్ ఇచ్చినట్టు సమాచారం. రేస్ సక్రమంగా నిర్వహించేందుకు స్పాన్సర్ లేకపోవడంతో %ఎవీణూా%నే రంగంలో దిగి డబ్బులు చెల్లించినట్టు ఈడీ ముందు బీఎల్ఎన్ రెడ్డి వివరించారు. ఫార్ములా-ఈ రేస్ కేసులో ఏ2గా ఉన్న అరవింద్‌కుమార్‌ను ఏసీబీ విచారించింది. గతంలో పురపాలక శాఖ స్పెషల్ సీఎస్‌గా ఉన్న అరవింద్.. అగ్రిమెంట్ సమయంలో కీలకంగా వ్యవహరించారు. ఈ కేసులో దానకిషోర్ స్టేట్‌మెంట్ ఆధారంగా అరవింద్‌ను ఏసీబీ విచారించింది. హైదరాబాద్‌లో సీజన్ 2 నిర్వహణ కోసం %ఎవీణూా%పై అదనపు భారం ఎందుకు మోపారు? గవర్నర్ అనుమతి లేకుండా మొదటి అగ్రిమెంట్‌ను ఎందుకు రద్దు చేశారు? రెండో అగ్రిమెంట్ చేసుకునే సమయంలో కాంపిటెంట్ అథారిటీకి ఎందుకు చెప్పలేదు? ఎన్నికల కోడ్ అమల్లో సమయంలో అగ్రిమెంట్ ఎందుకు చేసుకున్నారు? %ఎవీణూా% బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌తో పాటు ఆర్థిక శాఖ అనుమతి ఎందుకు తీసుకోలేదు? వంటి ప్రశ్నలను అరవింద్ కుమార్‌పై ఏసీబీ సంధించింది.

## మే 1 తర్వాతే కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు : టీజీపీఎస్సీ



**నమస్తే హైదరాబాద్** :హైదరాబాద్ : కొత్త ఏడాదిలో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు టీజీపీఎస్సీ బ్యాడ్ న్యూస్ వినిపించింది. ఇప్పట్లో కొత్త నోటిఫికేషన్లు లేవని టీజీపీఎస్సీ చెప్పకనే చెప్పింది. మే 1వ తేదీ నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. మార్చి 31వ తేదీలోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపింది. ప్రభుత్వం ఇచ్చిన ఖాళీలపై కసరత్తు చేసి మే 1 నుంచి నోటిఫికేషన్లు ఇస్తామని పేర్కొంది. నోటిఫికేషన్లు జారీ అయ్యాక 6 నుంచి 8 నెలల లోపు ఉద్యోగాల భర్తీ చేపడుతామని స్పష్టం చేసింది. ఇక గ్రూప్ -3కి సంబంధించి ప్రాథమిక కీ విడుదల చేసింది టీజీపీఎస్సీ. జనవరి 12వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపింది. ఇక గ్రూప్ -2 ప్రాథమిక కీ కూడా మరో రెండు రోజుల్లో విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పని చేస్తున్నట్లు టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు.

## కింగ్ ఫిషర్ బీర్ల నిలిపివేత..



హైదరాబాద్ : తెలంగాణలో కింగ్ ఫిషర్, హీనెకెన్ బీర్లు అమ్మకాలు నిలిపి వేస్తున్నట్టు యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. తెలంగాణకు కింగ్ ఫిషర్, హీనెకెన్ బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ బ్రూవరీస్ తీసుకున్న నిర్ణయం అనేక ప్రశ్నలకు తావిస్తోందని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ బకాయిలు చెల్లించలేదని యూబీఎల్ పేర్కొంది. బీర్ల విక్రయాలు నిలిపివేస్తే ప్రీమియం బ్రాండ్లు కింగ్ ఫిషర్, హీనెకెన్‌కు అంతరాయం కలుగుతుంది. స్థానిక బ్రాండ్లు బూమ్ బూబ్ బీర్, బిర్యానీ బీర్ల ప్రోత్సాహానికి చేస్తున్న ప్రయత్నమా..? బిల్లుల చెల్లింపులో ప్రత్యేక ప్రాధాన్యతల వల్ల ఈ పరిస్థితి తలెత్తిందా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం సీనియారిటీ ఆధారంగా బిల్లులను క్లియర్ చేసేది అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా ధరల విషయంలో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోక పోవడం వల్ల తెలంగాణలో కంపెనీ నిర్వహణ నష్టాలు పెరిగాయని.. అందువల్ల, తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కి సరఫరాలను వెంటనే నిలిపి వేయాలని యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ నిర్ణయించింది. గత రెండు సంవత్సరాలుగా ధరలు పెంచక పోవడంతో నష్టాలు పెరిగాయని.. తెలంగాణ రాష్ట్రంలో కింగ్ ఫిషర్, హీనెకెన్ బీర్ల అమ్మకాలు నిలిపి వేస్తున్నట్టు ప్రకటించింది.

## బెనిఫిట్ షోలపై రేవంత్ సర్కార్ యూటర్న్

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జనవరి 8 సీఎం రేవంత్‌రెడ్డి మరో యూటర్న్ తీసుకున్నారు. పుష్ప-2 సినిమా రిలీజ్ సమయంలో తొక్కిసలాట జరిగిన అనంతరం 'ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలు ఉండవు. అదనపు షోలు ఉండవు. టిక్కెట్ ధరలు పెంచబోం' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం విదితమే. అసెంబ్లీలో గంభీరంగా ప్రకటించి నెల రోజులు కూడా గడవకముందే ప్రభుత్వం యూటర్న్ తీసుకున్నది. రామ్‌చరణ్ హీరోగా, దిల్‌రాజు నిర్మించిన

2లో

# బెనిఫిట్ షోలపై రేవంత్ సర్కార్ యూటర్న్

'గేమ్ ఛేంజర్' సినిమా బెనిఫిట్ షోలకు, అదనపు షోలకు, టిక్కెట్ ధరల పెంపునకు అనుమతులు ఇచ్చింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. 10వ తేదీన ఉదయం 4 గంటల నుంచి బెనిఫిట్‌షోలు ప్రదర్శించేందుకు, ఆ రోజు 6 షోలు, 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఐదు షోలు ప్రదర్శించేందుకు అ నుమతి ఇచ్చారు. అంతేకాదు, 10న అదనంగా మల్టీప్లెక్స్‌లో రూ.150, సింగిల్ స్క్రీన్లలో రూ.100, 11–19 వరకు మల్టీప్లెక్సుల్లో రూ.100, సింగిల్ స్క్రీన్లలో రూ.50 టిక్కెట్ ధరలు పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతించింది. సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయంపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీఎం రేవంత్, మం త్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన ప్రతిజ్ఞలు, ఇచ్చిన ప్రకటనలు వట్టి బూటకమేనా? అని నెటిజన్లు మండిపడుతున్నారు. 'అసెంబ్లీలో సీఎం మాటకు ఉన్న విలువ ఇదేనా?' అని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి 'ఎక్స్'లో ప్రశ్నించారు. ఇది క్విడ్‌ప్రో కో కాదా? అని నిలదీశారు. ఆ సిని మా నిర్మాత దిల్‌రాజు ఎఫ్‌డీసీ చైర్మన్‌గా ఉన్నారని, ఆయనకు లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వం జీవోలు ఇవ్వడం నేరం కాదా? అని ప్రశ్నించారు.

# విద్యార్థిని విద్యార్థులకు అగ్ని ప్రమాదం పట్ల అవగాహన కల్పిస్తున్న. అగ్నిమాపక కేంద్రం సిబ్బంది

**కాజీపేట జనవరి 8 నమస్తే హైదరాబాద్**

విశ్వభారతి హై స్కూల్ బాపూజీనగర్ కాజీపేట్ లో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వారు రావడం జరిగింది. అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వారు పాఠశాలలో ఉన్న పిల్లలకు మంట తో జరిగే ప్రమాదం పట్ల అవగాహన మరియు ఇంటిలో జరిగే ప్రమాదవశాత్తు మంటలు చెలరేగితే ఆర్పడానికి ఫైర్ ఎక్స్టింగ్విషర్లలో ఎన్ని రకాలు ఉంటాయో తెలియజేయడం జరిగింది. ఇంటిలో, షాపింగ్ మాల్స్ లో, దుకాణాల్లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగితే వాటి నుండి ఏ విధంగా బయటపడాలో అవగాహన కల్పించారు. పాఠశాల పిల్లలకు టీచర్లులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన అగ్నిమాపక సిబ్బంది వారికి ధన్యవాదములు తెలియాచేశారు.



ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధయాకర్ ఫైర్ అధికారి, %ఖ%. జనార్ధన్ లిఫ్ట్ మెన్ , %వీస%. యాకూబ్ ఫైర్ మెన్ రత్నాకర్ ఫైర్ మెన్ గౌతము ముని ఫైర్ మెన్ మరియు పాఠశాల పిల్లలకు టీచర్లులకు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నమస్తే హైదరాబాద్ క్యాలెండర్ ఆవిష్కరించిన జక్క వెంకట్ రెడ్డి ..



**మేడిపల్లి జనవరి 08 (నమస్తే హైదరాబాద్):**
నమస్తే హైదరాబాద్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను పిర్జాదిగూడ కార్పొరేషన్ మాజీ మేయర్ ఎ వి కన్స్ట్రక్షన్ ఎండీ జక్కవెంకట్ రెడ్డి తన కార్యాలయంలో బుధవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు రావాలని కోరారు నిజాలు నిర్భయంగా రాయడంలో నమస్తే హైదరాబాద్ దినపత్రిక ముందుంటుందని, ప్రజా సమస్యలను చూపించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో, నమస్తే హైదరాబాద్ ఎడిటర్ గొడిశాల సోమయ్య గౌడ్ ,రాజపేట నవీన్ చారి, మల్లేష్, రఘు పాల్గొన్నారు.

# నమస్తే హైదరాబాద్ క్యాలెండర్ ఆవిష్కరించిన బూడిద బిక్షమయ్య గౌడ్



**మేడిపల్లి జనవరి 08 (నమస్తే హైదరాబాద్):**
నమస్తే హైదరాబాద్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తన కార్యాలయంలో బుధవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు రావాలని కోరారు నిజాలు నిర్భయంగా రాయడంలో నమస్తే హైదరాబాద్ దినపత్రిక ముందుంటుందని, ప్రజా సమస్యలను చూపించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో, నమస్తే హైదరాబాద్ ఎడిటర్ గొడిశాల సోమయ్య గౌడ్ , రిపోర్టర్ మల్లేష్ గౌడ్, పారుపల్లి మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, హరీష్ గౌడ్ పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ఉర్సు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు నిదర్శనమని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ముస్లిం సోదరులు ఆరాధ్య దైవంగా భావించే ప్రముఖ ప్రసిద్ధి గాంచిన "ఖ్వాజ గరీబ్ నవాజ్" దర్గా ఉత్సవానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేకమైన గంధం, చాదర్ నెహ్రూనగర్ కమిటీ హాల్ వద్ద నుండి ఊరేగింపుగా భక్తి శ్రద్ధలతో దర్గా వరకు చేరుకుని "ఖ్వాజ గరీబ్ నవాజ్" బాబా కు కార్పొరేటర్ రాగం సమర్పించారు. అనంతరం దర్గాను దర్శించి చాదర్, పూల మాలలు కప్పి ముస్లిం పెద్దలచే ప్రత్యేక ప్రార్థనలు చేసారు. అనంతరం దర్గా నిర్వాహకులు కార్పొరేటర్ ను శాలువాతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..ఉర్సు ఉత్సవం మత సామరస్యాలకు ప్రతీక అని అందరు కలిసికట్టుగా ఉ



ఒడి ప్రశాంతమైన వాతావరణంలో ఉర్సు ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ సీనియర్ నాయకులు యాదా గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మా, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, రజాక్, దస్తగిర్, ఖాజా, రియాజ్, నవాజ్, జానీ, ఇజాజ్, ఈల్యాస్, నూర్, అబ్బుల్ గని, యూనుస్, ఇన్సాన్, ముసలయ్య, రవి, వెంకటేష్, సత్యనారాయణ, సైదులు, మహిళలు దివ్య, నిరూప స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో అభివృద్ధి పూర్తి చేయాలి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులను చేపట్టాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడలో రూ.40 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బుధవారం అధికారులు,స్థానిక కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అభివృద్ధి పనులను చేపట్టాలని అన్నారు.నాణ్యత ప్రమాణాలతో సకాలంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు. డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి ఏఈ రషీద్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్, తిరుపతి,సీనియర్ నాయకులు, కిషన్ గౌలి, సుమన్,శ్రీకాంత్ రెడ్డి, బాబ్జీ సింగ్, రాజు, శ్రీను, వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి,నానక్ రామ్ గుడా వాసులు,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్,కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో .....

# విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బిహెచ్ఈఎల్ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత, అధ్యాపకురాళ్లు డాక్టర్ అనురాధ, ప్రజ్వల, జ్యోతిర్మయి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వరలక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలి

## తుంగతుర్తి సబ్ ఇన్స్పెక్టర్ రుద్ర క్రాంతి కుమార్



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 8:**
తుంగతుర్తి మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో తుంగతుర్తి పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సైబర్ నేరాలపై, సెల్ ఫోన్ వినియోగం గురించి బుధవారం విధ్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ఎస్ఐ రుద్ర క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థునులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు.

గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్‌నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసులకు, ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని ఆయన కోరారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దు కొనాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని మహిళలపై చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా వారోత్సవాలపై కళాప్రదర్శన



**జనగామ(నమస్తే హైదరాబాద్)** జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పల్లవి మేడం ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా జనగామ జిల్లా లింగాల గణపురం మండల కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని మద్యం మత్తుతో వాహనం నడపరాదని విధిగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వరాదని మంచి ప్రయాణం ప్రతి కుటుంబానికి సంతోషమని సారధి కళాకారులు తమ ఆటపాటలతో వాహనదారులను చైతన్య పరిచారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు గట్టగల్ల సంజీవ, టీం లీడర్ పిన్నింటి రత్నం, జనగామ శంకర్,బానోత్ గణేష్,కారుపోతుల సోమయ్య, కేమిటి కనకరాజు,బీజూరి చంద్రశేఖర్,పన్నీరు శ్రీనివాస్,సంజీవ్ నాయక్,సప్న,చామంతి,రంజాన్ బి,పద్మ,మమత,తదితరులు పాల్గొన్నారు,

# రివార్డు అందుకున్న ఎక్సైజ్ కానిస్టేబుల్




**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 8:**
తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న రావుల ఆంజనేయులు నల్లగొండ జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అధికారి లక్ష్మణ్ నాయక్ చేతుల మీదుగా రూ.3వేల రివార్డు అందుకున్నారు. ఇటీవల తిరుమలగిరి మండలం వెలిశాల వద్ద భారీ ఎత్తున లారీలో అక్రమంగా తరలిస్తున్న బెల్లం నిల్వలు, సారాయి పట్టివేతలో చాకచక్యంగా పనిచేసినందుకు ఆయనను అధికారులు అభినందించి రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సీఐ రజిత, ఎస్సైలు మూర్తి, జయప్రకాష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేత్ర సందర్శనకు వెళ్లిన ఆయిల్ పామ్ రైతులు

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 08:**
ఆయిల్ పామ్ తోటల సాగులో మెలుకువలు తెలుసుకొనేందుకు తుంగతుర్తి డివిజన్ పరిధిలోని మండలాలకు కు చెందినపలువురు రైతులు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పశ్చిమ గోదావరి జిల్లా లోని అంపా పురం గ్రామ క్షేత్ర సందర్శనకు వెళ్లారు. ఈ మేరకు జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తుంగతుర్తి డివిజన్ మండలాల్లో ఆయిల్ పామ్ తోటల సాగు చేయాలనుకునే రైతులు క్షేత్ర సందర్శకు వెళ్లి ఆయిల్ పామ్ సాగుచేస్తున్న రైతులతో ముఖా ముకి చర్చించారు. ఈసందర్భంగా పంట సాగులో ఉండే కష్టా, నష్టాలు, పంట దిగుబడి, పంటను అమ్ముకునే విధానాన్ని నేరుగా అభ్యుదయ రైతులనుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంపా పురంలో ఉన్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరిని రైతులు సందర్శించి అక్కడ ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకొన్నారు.



ఈ కార్యక్రమం లో ప్రాంతీయ ఉద్యాన అధికారిని వీ ప్రమిత, పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ జే హరీష్, జూనియర్ మేనేజర్ శశి కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్,క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, భద్రాచలం, నాగరాజు, రమేష్ కరుణాకర్ ఏ ఈ ఓ లు సత్యం, సాయిరాజు, శ్రీనివాస్, మౌనిక తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# రైతు సేవ సహకార సంఘం పాలకవర్గం సమావేశం



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 8:**

తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో బుధవారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ గతంలో రూ. 8కోట్లు ఉన్న సొసైటీ టర్నోవర్ ను ఐదేళ్ల కాలంలో రూ. 25కోట్లకు చేర్చినట్లు, పాలకవర్గం సొసైటీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మోడెం శ్రీలత, డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎలగందుల రామచంద్రు, భిక్షం రెడ్డి, మజీద్, పులుగుజ్జ యాకయ్య, ఈదప్ప, ఎడ్ల మల్లయ్య, రామనర్సమ్మ, పూలమ్మ, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

## జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 8:**
జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుపొందుటకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. బుధవారం సాయంత్రం కొత్తగూడెం లో జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకురాలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అత్యధిక సభ్యత్వ నమోదు గుర్తించిన ఏఐసీసీ నాయకులు రెండవసారి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా గుర్తింపును పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఎంపిక కావడం పట్ల ప్రత్యేకంగా జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దేవారం అనిత ప్రభాకర్ రెడ్డి, కోదాడ మహిళా ప్రధాన కార్యదర్శి ఉదయశ్రీ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ప్రవీణ్ రెడ్డి, సోమయ్య వెంకన్న, రాజు, మహేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించిన పోచారం పోలీసులు

**పోచారం జనవరి 8 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాపురం గ్రామ కమాన్ వద్ద పోచారం ఐటీ కారిడార్ ఇన్స్పెక్టర్ బి.రాజు, ఎస్సై నాగేశ్వరరావు సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన, సైబర్ క్రైమ్ కి గురికాకుండా ఎలా ఉండాలో సలహాలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో పోచారం పోలీస్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జనవరి 8(నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో గురువారం (09.01.25) రోజున విద్యుత్ అంతరాయం ఉందని ఏ ఈ యశ్వంత్ కుమార్ తెలిపారు. ఉదయం 10:00నుండి మధ్యాహ్నం 13.00 గంటల వరకు , ఘట్కేసర్లో విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఔషపూర్ విలేజ్, అరోరా కాలేజ్, కె పాల్, గోల్డెన్ వ్యాలీ కాలనీ, జగత్ స్వప్న కాలనీ.

నారపల్లి ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం పోచారం విద్యుత్ అంతరాయ ప్రాంతాలు సింగపూర్ టౌన్షిప్ ఏ 1 టు ఏ50, సి4 టు సి10 బ్లాక్లలో, మరియు పల్లవి స్కూల్ ప్రాంతం. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా అభివృద్ధియే మా లక్ష్యం.



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం (జనవరి 08) విశాఖపట్నంలో ఏపీ చరిత్రలోనే నిలిచిపోయే రూ. 2 లక్షల కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర మౌలిక సదుపాయాలు, ఆర్థిక వ్యవస్థ, కనెక్టివిటీని పెంచడంలో ఈ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడతాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 60 ఏళ్ల విరామం తర్వాత దేశంలో మూడోసారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇదే తన తొలి అధికారిక కార్యక్రమమన్నారు. ఆంధ్ర ప్రజలు ఇచ్చిన అద్భుతమైన స్వాగతం, ఈ రోజు ప్రజలు నన్ను స్వాగతించిన తీరు అమితంగా ఆకట్టుకుందన్నారు . ఏపీ సీఎం చంద్రబాబు నాయుడి ప్రతి మాటను గౌరవిస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నేను భరోసా ఇస్తున్నానని, కలిసికట్టుగా చంద్రబాబు లక్ష్యాలను కచ్చితంగా సాధిస్తామని ప్రదాని మోదీ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో అవకాశాలకు, అవకాశాలకు కొదవలేదు. దేశాభివృద్ధిలో ఈ రాష్ట్రం కీలకపాత్ర పోషించడమే కాకుండా కొత్త అభివృద్ధికి ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రశంసిస్తూ, 'చంద్రబాబు చెప్పినది దేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు స్ఫూర్తిదాయకం. ఆయన ప్రతి మాటలో అభివృద్ధి, సంకల్ప స్ఫూర్తి ప్రతిఫలిస్తుంది. ఆయన చెప్పిన అన్ని ఆలోచనలను అందరం కలిసి నెరవేరుస్తామని" ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అభివృద్ధి దిశగా కలిసి ముందుకు సాగుదామని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. భవిష్యత్‌లో నూతన సాంకేతికతలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ మారాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మా విజన్ అని అన్నారు ప్రధాని. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవ చేయడమే మా సంకల్పమన్నారు. ఆంధ్రప్రదేశ్ 2047 నాటికి దాదాపు 2.5 ట్రిలియన్ డాలర్లు సంపాదించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దృక్పథాన్ని సాకారం చేసేందుకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 2047లో బంగారు ఆంధ్రకు శ్రీకారం చుట్టింది. ఇందులో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్ ప్రతి లక్ష్యంతో భుజం భుజం కలిపి పని చేస్తోంది. అందుకే కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల పథకాల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

కొత్త ప్రారంభించే ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కొత్త పుంతలు తొక్కుతాయన్నారు ప్రధాని మోదీ. ఆంధ్ర ప్రదేశ్ ఇన్నోవేషన్ స్వభావం కారణంగా ఐటి, టెక్నాలజీకి కేంద్రంగా ఉంది. కొత్త, భవిష్యత్తు సాంకేతికతలకు ఆంధ్రా కేంద్రంగా మారాల్సిన సమయం ఆసన్నమైంది. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం కంటే మనం ముందంజలో ఉందామన్నారు. గ్రీన్ హైడ్రోజన్ అభివృద్ధి చెందుతున్న క్షేత్రం అని ఆయన అన్నారు. దేశం 2023లో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ప్రారంభించింది. 2030 నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే లక్ష్యం. ఇందుకోసం తొలిదశలో రెండు గ్రీన్ హైడ్రోజన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తానమన్నారు ప్రధాని. అందులో మన విశాఖపట్నం ఒకటి. భవిష్యత్తులో ఇంత పెద్దఎత్తున గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసే సదుపాయం ఉన్న ప్రపంచంలోని అతికొద్ది నగరాల్లో విశాఖపట్నం నిలుస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. ఈ గ్రీన్ హైడ్రోజన్ కేంద్రం అనేక ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది మరియు ఆంధ్రప్రదేశ్‌లో తయారీ పర్యావరణ వ్యవస్థను కూడా సృష్టిస్తుందని మోదీ స్పష్టం చేశారు.

అంతకుముందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి నేతలపై పూలవర్షం కురిపించారు. ప్రధాని మోదీ కూడా వారికి కరచాలనం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మార్గమంతా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల జెండాలతో నిండిపోయింది. సిరిపురం కూడలి వినాయకుడి ఆలయం నుంచి ప్రారంభమైన రోడ్ షో ఆంధ్రా యూనివర్సిటీలోని ఇంజినీరింగ్ కళాశాల మైదానానికి చేరుకుంది. ఇక్కడ ప్రధాని మోదీ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

# కేంద్ర ప్రభుత్వ నమస్తే స్కీమ్ స్టేట్ కోఆర్డినేటర్ గా జాబ్ వచ్చిన యోగేశ్వర్ నీ సన్మానించిన పావని జంగయ్య

**ఘట్కేసర్ జనవరి 8 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్, ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్ ఇన్చార్జి పి యోగేశ్వర్ కి కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన నమస్తే స్కీమ్ కి స్టేట్ నమస్తే కోఆర్డినేట్ గా జాబ్ వచ్చినందుకు ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ సన్మానం చేయడం జరిగింది.



పావని జంగయ్య మాట్లాడుతూ పి.యోగేశ్వర్ 2020 అక్టోబర్ లో జాయిన్ అయ్యారు, ఘట్కేసర్ మున్సిపాలిటీలో మూడుసార్లు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డ్స్ లో రావడం తన కృషి అమోహం, ఆ సబ్జెక్టుల్లో నమస్తే స్కీమ్ ( నేషనల్ యాక్షన్ ఫర్ మెకానిజడ్ శానిటేషన్ ఎకో సిస్టం) నమస్తే కోఆర్డినేటర్ గా జాబ్ వచ్చినందుకు ఆనందంగా ఉందని, ఇంకా ఇలాంటి పదోన్నతులు భవిష్యత్తులో ఇంకా రావాలని కోరుకుంటున్న, మా ఘట్కేసర్ మున్సిపాలిటీ పాలకవర్గం నుండి ధన్యవాదాలు తెలుపుతున్నాము.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకటరెడ్డి, కే రమాదేవి, బొక్క సంగీత, బందారి ఆంజనేయులు, కే అనురాధ, నస్రిన్ సుల్తానా, ఎస్ నాగజ్యోతి, బి శశికళ, కడపలో మల్లేష్, మేకల పద్మారావు, షేక్ జహంగీర్, పి నరేష్ యాదవ్, బి నరసింగరావు, కే రవీందర్, కోఆప్షన్ సభ్యులు పి అరుణ, బొక్క సురేందర్, అసిస్టెంట్ ఇంజనీర్ పి రాకేష్, మేనేజర్ వెంకటరెడ్డి, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బోడుప్పల్,ఫీర్జాదిగూడ జంట కార్పొరేషన్ లో హైడ్రాధికారుల పర్యటన

## పలు ఫీర్యాదులపై పరిశీలించిన అదికారులు...

## కూల్చివేతలు చేయాలని సూచించిన కమిషనర్...



**మేడిపల్లి,జనవరి08(నమస్తే హైదరాబాద్) :** చెరువుల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా మరోసారి ఈస్ట్ హైదరాబాద్ పై దృష్టి పెట్టింది. తక్షణమే వాటిని తొలగించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఈ మేరకు మేడిపల్లి మండల పరిధిలోని పరిధిలోని పీర్జాదిగూడ,బోడుప్పల్ జంట కార్పొరేషన్ లలో కబ్జాలపై పలు ఫీర్యాదు రావడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆద్వర్యంలో స్థానిక అధికారులు,బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ లతో కలిసి పర్యటించింది. దీంతో అక్రమాల అక్రమార్కుల గుండెల్లో గుబులు పట్టుకుంది. ఏమి కూల్చివేస్తారోనని స్థానికంగా చర్చించుకుంటున్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచర్ల చింతల చెరువు వద్ద సర్వే నంబర్ 57 కొత్త కిషోర్ గౌడ్,కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్ లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు చేసిన ఫీర్యాదుపై చింతల చెరువు పరిసరాలను,బఫర్ జోన్‌లను వారు పరిశీలించారు. కొత్త నిర్మాణాలు పెద్దగా ఉండటంతో పాటు, నిర్మాణంలో ఉన్న కట్టడాల కట్టడాలపై సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్లోని పార్క్ స్థలాన్ని గతంలో కబ్జా చేసి ఇల్లు నిర్మాణం,రోడ్డును కబ్జా చేసి ప్రహరీ గోడ నిర్మాణం,పక్కనే ప్రభుత్వ స్థలం కబ్జాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో స్థానిక ఎమ్మార్వో హసీనా, పీర్జాదిగూడ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి సుకన్య ప్రభుత్వ అధికారులతో కలిసి స్థానికుల సమక్షంలో కబ్జా ప్రాంతాలను హైడ్రా కమీషనర్ రంగనాథ్ పరిశీంచారు. ప్రభుత్వ పార్క్ స్థలానికి ఎల్ఆర్ఎస్ కు ఎలా అప్రువల్ ఇచ్చారు,ఇంటి నిర్మాణానికి మున్సిపల్ పర్మిషన్ ఎలా ఇచ్చారు తదితర అంశాలపై అధికారులను ప్రశ్నించారు. సహజ యోగ ధ్యాన కేంద్రం పక్కన ఉన్న



రోడ్డుపై కాంపౌండ్ వాల్ ను గేటును తొలగించాలని అధికారులను ఆదేశించారు. పార్కు స్థలాన్ని కబ్జా చేసి నిర్మించిన ఇండ్లను వాటి అనుమతులను పరిశీలిస్తామని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. పర్యటించిన వారిలో బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,నాయకులు ప్రభాకర్ గౌడ్, కుర్ర శివశంకర్ ,కొత్త విక్రమ్ గౌడ్,కొత్త ప్రశాంత్ గౌడ్, బోడుప్పల్ టౌన్ ప్లానింగ్ ఆధికారి కావ్య,
ఇరిగేషన్ ఏఈ పరమేష్,ఆర్ ఐ లు రాకేష్,సత్యనారాయణలు, టౌన్ ప్లానింగ్ చైన్ మెన్లు రాజు గౌడ్,మధు,తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ జూ పార్కులో జంతువులన్నీ సేఫ్..!

జూలాజికల్ పార్క్‌లో జంతువులను బర్డ్ ఫ్లూ భయాందోళనకు గురిచేస్తుంది. గత నెలలలో బర్డ్ ఫ్లూ కారణంగా నాగపూర్ గోరెవాడ రెస్క్యూ సెంటర్ లో మూడు పులులు, ఓ చిరుత చనిపోవడంతో కేంద్రం అలెర్ట్ అయింది. దేశంలోని జూపార్క్ అధికారులను అలర్ట్ చేసింది. హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో జంతువులు, పక్షులకు బర్డ్ ఫ్లూ రాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఇక్కడ 22 పులులు, 19 సింహాలు, ఆరు చిరుతలున్నాయి. ముఖ్యంగా పులులు, సింహాలు, చిరుతలు, పక్షులు, ఇతర క్షీరదాల ఆరోగ్యం, ఆహారం, శుభ్రత విషయంలో చాలా కేర్ తీసుకుంటున్నారు. ప్రస్తుతానికి అయితే జూలో ఉన్న జంతువులు అన్నీ పూర్తి ఆరోగ్యంగానే ఉన్నాయని జూ పార్క్ అధికారులు తెలిపారు.

పచ్చి మాంసం, బర్డ్ ఫ్లూ సోకిన మాంసం తినడం వల్ల, వలస పక్షుల వల్ల జంతువుల్లో బర్డ్ ఫ్లూ సోకే ప్రమాదం ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. పులులు, సింహాలు, చిరుతలకు పచ్చి మాంసాన్ని ఇవ్వకుండా వేడి నీళ్లలో వేసి తీసి ఇస్తున్నట్లు తెలిపారు. పక్షుల ఎన్ క్లోజర్లను అన్ని వైపులా ఓపెన్ చేయకుండా సందర్శకులకు కనిపించేలా మాత్రమే తెరిచి పెడుతున్నారు. వలస పక్షుల రాకతో బర్డ్‌ఫ్లూ రాకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నారు. పక్షులు, జంతువులకు ఇచ్చే నీళ్లలో యాంటీ బయాటిక్స్, మల్టీ విటమిన్స్ కలిపి ఇస్తున్నారు. ప్రతి రోజూ జంతువుల గమల, మూత్ర శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపిస్తున్నట్లు జూ అధికారులు వెల్లడించారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 09-01-25 (4).pmd 4 1/9/2025, 4:15 AM